
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076


# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
శుక్రవారం | 22 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9




మండల కేంద్రాలలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు

పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటు

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

# కోటి 25 లక్షలతో జిల్లా కేంద్ర గ్రంథాలయం నిర్మాణం

పెద్దపల్లి, సెప్టెంబర్21(మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లాకేంద్రంలో కోటి 25లక్షల వ్యయంతో నూతన గ్రంథాలయ భవనం నిర్మిస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే గ్రంథాలయానికి జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి లతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈసందర్బంగా మంత్రి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కోటి 25లక్షల వ్యయంతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టామని మొదటి దశలో ప్రభుత్వం 50లక్షలు మంజూరు చేసిందని, విడతల వారిగా భవన నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన గ్రంథాలయాలను బాగు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల సైతం గ్రంథాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ గ్రంథాలయాలను డిజిటలైజ్ చేస్తున్నామని, గ్రంథాలయాలలో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని మంత్రి అన్నారు. గ్రంథాలయాలలో మిగతా 2లో..

## జై..జై.. గణేషా...

- భక్తజన నీరాజనాలందుకుంటోన్న గణనాథుడు
- గణపతి మండపాల వద్ద కోలాహలం


2 లో



# ఎమర్జెన్సీ మెసేజ్‌లతో ఉలిక్కిపడ్డ సెల్ ఫోన్ వినియోగదారులు

మంచిర్యాల, సెప్టెంబర్ 21 ( మనం న్యూస్ ) : గురువారం మొబైల్ ఫోన్‌లకు వచ్చిన ఎమర్జెన్సీ మెసేజ్‌లను చూసి వినియోగదారులు బెంబేలెత్తారు. ఆ మెసేజ్ స్క్రీన్ మీద ప్రత్యక్షమైన క్షణం కొత్త రకమైన సౌండ్ వెలువడడం, స్క్రీన్‌పై ఎర్ర మార్కుతో కూడిన మెసేజ్ కనిపించడంతో అనేక మంది ఆందోళనకు గురయ్యారు. ఆ మెసేజ్‌ను చూసిన అనేక మంది వినియోగదారులు ఏం చేయాలో పాలుపోక చూస్తూ ఉండి పోయారు.

ఆ మెసేజ్ ఉన్నంత సమయంలో పలువురి ఫోన్‌లు ఇతర పనుల కోసం వినియోగంలోకి రాకపోవడంతో ఏం చేయాలో తోచక కనిపించినవారిని అడిగి తెలుసుకున్నారు. అసలే సైబర్ క్రైంలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ఎవరు పంపించారో, దాన్ని తాకితే ఏమవుతుందో అనే అనుమానంతో దాన్నే




చూస్తుండి పోయారు. మెసేజ్ కు ఎలాంటి రిప్లయి ఇవ్వకపోవడంతో ఒక్కొక్కరికి మూడు, నాలుగు సార్లు అదే మెసేజ్ తిరిగి ప్రత్యక్షమైంది. దీంతో పలువురు వినియోగదారులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. దాదాపు 12 నుంచి 12:30 గంటల ప్రాంతంలో అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి చోటుచేసుకుంది.

## ఇదీ అసలు విషయం

దేశ వ్యాప్తంగా టెలి కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ పాన్ ఇండియా ఎమర్జెన్సీ మొబైల్ అలర్ట్ ని ప్రయోగాత్మకంగా నిర్వహించింది. దీంతో మనకు మొబైల్ స్క్రీన్లపై ఎమర్జెన్సీ వార్నింగ్ మెసేజ్ ప్రత్యక్షమైంది. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అనుబంధంతో ఈ టెస్టింగ్ జరిగింది. భవిష్యత్తులో ప్రకృతి విపత్తుల నుండి ప్రజలను అలర్ట్ చేయడానికి ట్రయల్ టెస్ట్ నిర్వహించారంతే.

# జై..జై.. గణేషా...




చిగురుమామిడి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్)ః వినాయక చవితిని పురస్కరించుకుని నిర్వహించుకునే నవరాత్రి వేడుకలను చిగురుమామిడి మండల వ్యాప్తంగా భక్తి శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వందలాది మండపాల వద్ద ఆ విఘ్ననాథున్ని దర్శించుకుంటోన్న భక్తులు నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వివిధ రీతిల్లో కొలువైన విఘ్నేశ్వరుని ప్రతి రూపాలకు తోడు, శోభాయమానంగా అలంకరించిన మండపాలను దర్శించుకుంటోన్న భక్తులతో ఆయా ప్రాంతాలు నిత్యం కోలాహలంగా ఉంటున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో గత నాలుగు రోజులుగా గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గల్లి గల్లిలో ఉత్సవాలు రాత్రి పూట సందడిగా జరుగుతున్నాయి. ఇందుర్తి గ్రామం అంగడి బజార్ లోని యువసేన యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునితో పాటు సుందరగిరి, చిగురు మామిడి, కొండాపూర్, ముల్కనూర్ రామంచ, పీచుపల్లి ,బొమ్మనపల్లి ఉల్లంపల్లి ముద్దు మాణిక్యం, నవాబు పేట్, తదితర గ్రామాల్లోని, ప్రతిష్టించిన గణనాథులకు ప్రతిరోజు అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణతో పాటు గణపతిని ఉదయం సాయంత్రం వివిధ రకాల పూలతో అలంకరిస్తున్నారు. రాత్రి వేళలో లైటింగ్స్ సౌండ్స్ తో గణేష్ మండపాలు కళకళలాడు తున్నాయి. ప్రతిరోజు వేకువ జామున భక్తి పాటలతో గ్రామంలో భక్తి పారవశ్య వాతావరణం కనిపిస్తోంది. మండపాల నిర్వాహకులు వేద పండితుల ఆధ్వర్యంలో ఉదయం, సాయంకాలం పూజా కార్యక్రమాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేసి మధ్యాహ్నం అన్నదాతల సహాయ సహకారాలతో మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాత్రి వేళలో గణేష్ మండపాల వద్ద చిన్న పెద్ద తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఒగ్గు కథలు, మహిళలు దాండియా కోలాటాలు నిర్వహిస్తున్నారు. గురువారం వివిధ మండపాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, యువసేన యూత్ అధ్యక్షులు గాదె రఘునాథ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కాంతారావు, శ్రీనివాస్ రెడ్డి, బందెల శ్రీనివాస్, పున్నం సంపత్, సున్నాయిల భరత్ కంతాల తిరుపతిరెడ్డి, కంది మల్లారెడ్డి, సాయి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్‌గౌడ్

చిగురుమామిడి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్)ః బిసి సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా బుర్ర శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ప్రకటించారు. ఈ మేరకు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ గురువారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వములో బీసీల హక్కుల సాధన, అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్య గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు యెన్నం ప్రకాష్, మండల అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ మండల ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, సంఘ నాయకులు తాళ్లపెల్లి తిరుపతి, నిలుగొండ దశరథం, తాళ్లపెళ్ళి భాస్కర్, కాశరాజు అంజయ్య, తుర్పాటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎంపిలు

**- డెంగ్యూ,మలేరియా జ్వరాలకు వైద్యం చేస్తామంటూ ప్రాణాలు తీస్తున్న వైనం**

**- నేడు మైదంబండలో యువకుడు మృతి**

**- ముత్తారంలో ఇంజక్షన్ వికటించి కాలుకు ఆపరేషన్**

**- ఇంత జరుగుతున్న పట్టించుకొని జిల్లా వైద్యాధికారులు**

ముత్తానం,సెప్టెంబర్ 21 మనం న్యూస్ ః ముత్తారం మండలంలో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఎందుకంటారా.. తెలిసి తెలియని వైద్యంతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఆర్ఎంపి వైద్యులు ఎచ్చక్క ఎంబిబిఎస్ డాక్టర్ల లాగా దావఖానలతో పాటు బోర్డులు ఏర్పాటు చేసుకొని వాటితో పాటు మెడికల్ షాపులు పెట్టి ప్రజలకు ఎంబిబిఎస్ తరహాలో వైద్యం అందిస్తున్నారు. దీంతో వారి వైద్య వృత్తి మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలగా విరజిల్లుతున్నది. వారి నిర్లక్షానికి గ్రామాల్లో చాలామంది ప్రాణాలు మాత్రం గాల్లో కలుస్తున్నాయి. వారం రోజుల్లో ముత్తారం మండలంలోని ఓడేడు, మైదంబండలో రెండు ప్రాణాలు గాల్లో కలవుగా ముత్తారంలో ఆర్ఎంపి వైద్యుడు ఒకరికి ఇంజక్షన్ వేయగా కాలు తొంటికి ఆపరేషన్ చేసి కాలును రక్షించిన ఘటన ముత్తారం మండలంలో చోటు చేసుకుంటుకుంది. అయినప్పటికి మన జిల్లా వైద్యాధికారులు మాత్రం తమకు ఏం సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో గ్రామాల్లోని ప్రజలు జిల్లా వైద్యశాఖపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన ఓఆర్.ఎం.పి వైద్యుని నిర్వాకానికి పక్క రాష్ట్రం నుండి తెలంగాణ ప్రాంతానికి బతుకుతెరువు కోసం వచ్చిన వలస కూలికి జ్వరం వచ్చిందని ఆ ఆర్ఎంపి వైద్యుని సంప్రదించగా ఆర్ఎంపి వైద్యుడు తెలిసి తెలియని వైద్యంతో ఆర్ఎంపి డాక్టర్ అతనికి ఇంజక్షన్ వేయగా ఇంజక్షన్ వికటించి అతని కాలు తొంటికి రియాక్షన్ కావడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరగా పరీక్షించిన డాక్టర్లు ఇది ఆర్ఎంపి డాక్టర్లు నిర్లక్ష్య వైద్యమే కారణమని తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ వలస కూలి తొడభాగం కుళ్ళిపోవడంతో ఆపరేషన్ చేశారన్నారు. పొట్టకూటి కోసం వచ్చిన వలస కూలి కొలుకోవడానికి రెండు మూడు నెలలైనా పట్టొచ్చు అని అతని భార్య తెలిపింది. ఈ నిర్లక్ష్యానికి బాధ్యులు ఎవరు..? ఈ విధంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీ వైద్యుల పై డిఎంహెచ్వో గానిపై స్థాయి అధికారులు చర్యలు తీసుకొని వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే ప్రజల ప్రాణాలు గాల్లో కలిసే అవకాశం ఎక్కువగా ఉన్నాయి.

### వైన్‌షాపుల్లో దొంగతనం చేసిన అంతర్‌జిల్లా

## దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు

**దొంగిలించిన మొత్తం సొత్తు రికవరీ**

**హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి**



ఇల్లందకుంట మనంన్యూస్: ఈ నెల 8వ తేదిన నాగంపేట వైన్‌షాపులో 7000 రూపాయల నగదును ఈ నెల 13వ తేదిన జమ్మికుంట సిరివైన్స్‌లో5000, ఇల్లందకుంట మారుతి వైన్స్‌లో 55000, సాయినాథ్‌వైన్స్ లో 26000 నగదు చోరికి గురైంది. సీపీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు వరుస దొంతనాలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగల ముఠాను జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్‌కుమార్ లు కలిసి బృందంగా ఏర్పడి సీసీ పుటేజి ఆధారంగా,ఫింగర్‌ప్రింట్స్ నమునా సేకరించి సాంకేతిక పరిజ్ఞానంతో పో లీసులు అతిచాకచక్యంగా నింధితులను గాలించి పట్టుకున్నట్లు సీపీ సుబ్బారాయుడు తెలిపారు. గురువారం ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బండారి అరవింద్, తోడేటి ఓం సాయి లు జలసాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఏసీపీ జీవన్‌రెడ్డి తెలిపారు. వారు దొంగిలించిన 93వేల రూపాయల నగదును, నాలుగు మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నింధితులను పట్టుకోవడంలో జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్‌కుమార్,సిబ్బంది విష్ణు,అశోక్,పాషా,శ్రీనివాస్‌లను సీపీ సుబ్బారాయుడు, ఏసిపి జీవన్‌రెడ్డి లు అభినందించారు. వారికి రివార్డును ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులు షాపు కౌంటర్లలో డబ్బును ఎక్కువ మొత్తంలో ఉంచరాదని, సీసీ కెమెరాలను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని, కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## కోటి 25లక్షలతో జిల్లా కేంద్ర గ్రంథాలయం నిర్మాణం

మొదటి పేజీ తరువాయి..

ఎన్నో విషయాల పట్ల ఆధ్యయనం చేసే అవకాశం ఉంటుందని, విద్యార్థి దశ నుంచి గ్రంథాలయాలలో కొంత సమయం గడిపే అలవాటు అలవర్చుకోవాలని మంత్రి పేర్కొన్నారు. పోటి పరీక్షలకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో పెట్టామని, వివిధ వర్గాల ప్రజలు గ్రంథాల యాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసుకున్న జిల్లాల లో అన్ని హంగులతో ప్రజలకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి అన్నారు. ఈకార్యక్రమంలో ఈ.ఈ. గిరీష్‌బాబు, డి.ఈ శంకరయ్య, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన రుద్ర రాజు



కొత్తపల్లి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్)ః పట్టణంలోని ఎనిమిదవ వార్డు పరిధిలో ఎనిమిది లక్షల రూపాయల ఎస్‌డిఎఫ్ నిధులతో చేపట్టనున్న డ్రైనేజ్, సిసి రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ చైర్మన్ రుద్ర రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ సహకారంతో ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎస్‌కె.నజియాబాబా, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కట్ల సుధాకర్, మున్సిపల్ ఏఈ ఆసిఫ్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### ఠాగూర్ రాజేష్ ఆధ్వర్యంలో

# మహా అన్నదానం



జమ్మికుంట రూరల్,సెప్టెంబర్21( మనం న్యూస్ ): గణపతి ఉత్సవాలలో భాగంగా గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ నగర్ లో మహాగణపతి అన్నదాన కార్యక్రమం ఠాగూర్ రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజల అందరిపై ఉండాలని సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో పాడిపంటలతో అందరూ చల్లగా ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, ఠాగూర్ రాకేష్, కైలాసకోటి గణేష్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెడ్డింగ్ ఫోటోగ్రఫీలో నేషనల్ అవార్డు పొందిన జమ్మికుంట వాసి



జమ్మికుంట రూరల్,సెప్టెంబర్21(మనం న్యూస్)జమ్మికుంట పట్టణం మోత్కులగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పొనగంటి రాజుకు నేషనల్ స్థాయిలో ఎఫ్ ఐ పి రిబన్ అవార్డు అందుకున్నారు. సెకండ్ హెచ్ సి సి హిమాలయన్ కెమెరా క్లబ్ వారు నిర్వహించిన నేషనల్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్ లో పొనగంటి రాజు తీసిన వెడ్డింగ్ ఫోటో కు సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్ అవార్డ్ వచ్చింది. ఇందులో వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 360 మంది పాల్గొనగా రాజు తీసిన హ్యాపీ మూమెంట్ అనే ఫోటోకు అవార్డ్ రావడం పట్ల జమ్మికుంట మండల మోత్కులగూడెం ప్రజలు, ఫోటోగ్రాఫర్ రాజుని అభినందించారు. తాను తీసిన వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఫోటోకు అవార్డ్ రావడం పట్ల రాజు సంతోషం వ్యక్తం చేశారు .నా ప్రతిభను గుర్తించిన హెచ్ సి సి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## లైమ్ లైట్ అవార్డు పొందిన నాగేశ్వర్ రావుకు సన్మానం



మంచిర్యాల,21 సెప్టెంబర్(మనం న్యూస్): ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మోస్ట్ వైశ్య పాపులర్ మెన్ గా లైమ్ లైట్ అవార్డు పొందిన కాగజ్ నగర్ కు చెందిన వైశ్య సంఘం నేత రాచకొండ నాగేశ్వర్ రావును మంచిర్యాల వైశ్య సంఘం గురువారం నాడు మంచిర్యాలలో ఘనంగా సన్మానించారు. మంచిర్యాల వైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రాజేశం, వారి కమిటీ సభ్యులు, యువజన సంఘం అధ్యక్షుడు అక్కినపల్లి రవీందర్, వారి కమిటీ సభ్యులు, మహిళా సంఘం అధ్యక్షురాలు నాగిశెట్టి జ్యోతి వారి కమిటీ సభ్యులు సన్మానించారు. అరుదైన గౌరవం ఇచ్చి తనను సన్మానించినందుకు మంచిర్యాల వైశ్య సంఘం రాచకొండ నాగేశ్వర్ రావు ఈ సందర్భంగా కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక మాస ఉత్సవాలు

కొత్తపల్లి ,సెప్టెంబర్ 21 ( మనం న్యూస్): కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ లో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పోషక మాస ఉత్సవాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ .అరుణ హాజరయ్యారు .పోషణ మాసంలో భాగంగా ఆసిఫ్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పోషక విలువల గురించి వివరించారు.పోషక పదార్థాలు రోజు తినాలని, రాగిజావ తాగాలని పిల్లల్ని ఆరోగ్యంగా ఉండేలా చిరుధాన్యాలు తినాలని , ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా గర్భవతులు బాలింతలు అదనపు ఆహారం తినాలని సూచించారు. ఈ సందర్భంగా వివో గ్రూప్ సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆసిఫ్ నగర్ సర్పంచ్ కడారి శాంతా శ్రీనివాస్ ,ఎంపీటీసీ దావా కమలా మనోహర్ , గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ , ప్రభుత్వ పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ వాసంతి, ఉపాధ్యాయులు జి రాజేంద్రప్రసాద్ ఏం వసుమతి అంగన్వాడీ టీచర్స్ రమణ వెంకటలక్ష్మి పద్మ జయ కుమారి , లక్ష్మీ , వివో గ్రూపు పావని , వివో లీడర్స్, తల్లులు ,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



జమ్మికుంట, సెప్టెంబర్ 21( మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన రమా-శ్రీనివాస్ దంపతుల కుమారుడు సాయిచందు పై చదువుల కోసం యువ్ టీవీ సీఈవో పాడి ఉదయానందన్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి సాయి చందు తల్లిదండ్రులు రమా శ్రీనివాస్ కలిసి తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను వివరించగా వెంటనే స్పందించి సాయి చందు పై చదువుల కోసం తన అనుచరులచే రూ 15వేల సాయి చందు తల్లిదండ్రులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వీణ వంక మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ అబ్దుల్ హమీద్, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, వెన్నంపల్లి నారాయణ, దాసారపు లోకేష్,అమృత ప్రభాకర్, మంతెన శ్రీధర్, దూలం అంజి, సమిండ్ల చిట్టి, దసారపు వంశీకృష్ణ, చిన్నాల శ్రీకాంత్, తాళ్లపెల్లి కుమారస్వామి, సిరిగిరి శేఖర్, బుర్ర సాగర్, బొంగోనిప్రశాంత్, సంతోష్, అఖిల్, ఉమేష్ పటేల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి గాజుల భాస్కర్

### పత్రికావిలేఖరులచే ఘనసన్మానం



వీణవంక-సెప్టెంబర్ (26) మనం న్యూస్: మండల ప్రజా పరిషత్ పర్యవేక్షకులుగా విధులు నిర్వహించిన గాజుల భాస్కర్ గురువారం పదవి విరమణ పొందాడు. ఈ సందర్భంగా మండల పత్రికా విలేఖరులు భాస్కర్‌కు పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం విలేఖరులు మాట్లాడుతూ భాస్కర్ మండల ప్రజలకు విశేషమైన సేవలందించారని, అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా తన ధర్మాన్ని నిర్వర్తించి అందరికి ఆదర్శప్రాయంగా నిలిచిన ఉద్యోగి అని కొనియాడారు. వారి పదవి కాలం పూర్తి కాకముందే స్వచ్ఛంద పదవి విరమణ పొందడం బాధకలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్రికా విలేఖరులు యార కుమార్, ఎండి .రజాక్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, సంపత్ ,సుధాకర్,శంకర్, కట్ట రాజు, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# గాజుల భాస్కర్ సేవలు అనన్యం



వీణవంక-సెప్టెంబర్21(మనం న్యూస్): పదవికాలం ఉండగానే పదవి విరమణ చేసిన గాజుల భాస్కర్ సేవలుఅనన్యమని ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పర్యవేక్షకులుగా పని చేస్తున్న గాజుల భాస్కర్ గురువారం స్వచ్ఛంద విరమణ పొందిన సందర్భంగా ఆయనకు ఎంపీపీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12 సంవత్సరాలు పదవి కాలం ఉండగానే భాస్కర్ పదవి విరమణ పొందడం చాలా విస్మయానికి గురిచేసిందని, మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ఆయన చేసిన సహాయసహకారాలు గూర్చి కొనియాడారు. పదవి విరమణ నిర్ణయం తనకు ఆశ్చర్యానికి గురి చేసిందని, ఒక ఉద్యోగిగా డబ్బు ప్రధానం కాదని ప్రజాసేవే ముఖ్యమని భావించి పని చేశారని అన్నారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ భాస్కర్ తన తోటి ఉద్యోగస్తులకు సకాలంలో సూచనలు సలహాలు అందించి దిశానిర్దేశం చేశారని అన్నారు. తదుపరి భాస్కర్ మాట్లాడుతూ పేదప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ఉద్యోగంలో చేరానని,ధనము శాశ్వతం కాదని ,పదిమందికి సేవ చేయడమే జీవిత పరమార్థంగా భావించి తన విధులను నిర్వర్తించానని ,ఇంతకాలం తనకు సహకరించిన మండల ప్రజాప్రతినిధులు ,అధికారులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రజాప్రతినిధులు ,అధికారులు ఆయనకు శాలువ కప్పి మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, ఎంపీటీసీలు నల్ల మమత తిరుపతిరెడ్డి, కాసం వీరారెడ్డి, వడ్డేపల్లి లక్ష్మి భూమయ్య, సంగ స్వరూప సమ్మయ్య, మోరె స్వామి, సర్పంచులు రమేష్,నర్సయ్య, ఎంఈఓ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, అధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో దరఖాస్తులు ఆహ్వానం



వీణవంక-సెప్టెంబర్21(మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలోని మోడల్‌స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు కామర్స్ సబ్జెక్ట్ బోధించుటకు అతిథి ఉపాధ్యాయుల నియామకం ఈ నెల 23న చేపట్టనున్నట్లు గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.వేణు గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంకాం బిఈడి చేసిన వారు అర్హులని బిఈడి లేని వారిని కూడా పరిగణించ బడునని, ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కొరకు తమ పాఠశాలలో సంప్రదించగలరని తెలిపారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో మాక్ ఎలక్షన్స్

## విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన

## గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్

పెద్దపల్లి, సెప్టెంబర్ 21(మనం ప్రతినిధి): పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో గురువారం విద్యార్థినీ విద్యార్థులకు తమ తరగతి లీడర్‌ను ఎన్నుకునేందుకు నమూనా ఎన్నికలు నిర్వహించామని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలు అంటే ఏమిటి, వాటి నిర్వహణ విధానం తదితర ఎన్నికల ప్రక్రియపై అవగాహనను విద్యార్థులకు కలిగించాలనే ఆలోచనతో విద్యార్థులు వారి వారి క్లాస్ లీడర్‌ను ఎన్నుకునే విధంగా పాఠశాల ఆవరణలో నమూనా ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలలో సుమారుగా 450మంది విద్యార్థినీ విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ ఓటు హక్కును తొలిసారిగా వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు తమకు ఓటింగ్, ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన కల్పించడానికి ఈనమూనా ఎన్నికలను నిర్వహించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈఎలక్షన్ ను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో



గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, పిఇటీలు నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.









# నిబంధనలకు విరుద్ధంగా చేపడుతోన్న నిర్మాణాన్ని సీజ్ చేసిన అధికారులు




మెట్ పల్లి, సెప్టెంబర్ 21 ( మనం న్యూస్): పట్టణంలోని దుబ్బాడకు చెందిన పాస్టర్ ఏలీయా మెంగు అనే వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తోన్న ఇంటి పనులను నిలిపి వేయించిన మున్సిపల్, ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అధికారులు గురువారం సీజ్ చేశారు. కాగా ఆ ఇంటి నిర్మాణం వల్ల ఆ కాలనీకి చెందిన ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మున్సిపల్ కార్యాలయంలో స్థానికులు ఫిర్యాదు చేయగా మున్సిపల్ అధికారులు పనులు నిలిపివేయాలని నోటీసులు జారీ చేశారు. నోటీసులు ధిక్కరించి నిర్మాణం చేస్తుండగా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆ ఇంటిని సీజ్ చేశారు. ఆ ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని మున్సిపల్ అధికారులు గత నాలుగు నెలల క్రితం ఆ ఇంటి యజమానికి నోటీసులు ఇచ్చారు. ఆ సమయంలో మున్సిపల్ కమిషనర్ తన సిబ్బందితో లక్ష రూపాయల లంచం అడిగించాడని పేర్కొంటూ పాస్టర్ సోషల్ మీడియాలో, యూట్యూబ్ లో పోస్టు చేసిన వీడియో అప్పట్లో వైరల్ గా మారింది. ఇంటి చుట్టుపక్కల ఉండే ప్రజలకు ఇబ్బందికరంగా ఉండే నిర్మాణం చేయడమే కాకుండా అధికారులపై లంచం అడిగారంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి అధికారుల విధులకు ఆటంకం కలిగించి ఇబ్బంది చేసినందుకు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# నికార్సైన తెలంగాణావాది కొండా లక్ష్మణ్ బాపూజీ

## ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



మెట్ పల్లి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన స్వతంత్ర సమరయోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నికార్సైన తెలంగాణ వాదని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి తెరపైకి తెచ్చిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీదేనన్నారు. తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడవలసిన సమయం వచ్చినప్పుడు ఆయనను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, కౌన్సిలర్ మర్రి సహదేవ్, సోమిరెడ్డి రఘు, తిప్పల రాజేష్, వజ్జల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు అందించిన ఆశా వర్కర్లు



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొంటూ సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ నుంచి ఆశావర్కర్లు నిరవధిక సమ్మె తలపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సిరిసిల్లలోని సుందరయ్య నగర్ , అంబేద్కర్ నగర్ పిహెచ్‌సిలలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, తహసీల్దార్‌లకు సమ్మె నోటీసులను అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, ఆశా వర్కర్లు చంద్రకళ , నిర్మల, లావణ్య, స్వప్న, లక్ష్మి, పద్మ, గీత, పుష్ప, రజిత, వీణ, సంగీత, సుజాత, వీణ, రమాదేవి, విజయ, వర్ష, అనిత, నీరజ, బాలలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఘనంగా ప్రత్యేక పూజలు

చిగురుమామిడి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో షష్టి తిథిన గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామితో పాటు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి శ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతుల మీదుగా అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్,కరీంనగర్, నిజామాబాద్, మెట్టుపల్లి,జగిత్యా,సిద్దిపేట,హుస్నాబాద్,వరంగల్, మంచిర్యాల్, కోహెడ,ఎల్కతుర్తి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పవన్ శర్మ,గుళ్ల గణేష్,భక్తులు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మన తెలంగాణ సర్కులేషన్ ఆఫీసర్ రవీందర్,ఆలయ ధర్మకర్తలు మోహన్ రెడ్డి,తెరాల సత్యనారాయణ,తేరాలా అమర్,ఐరెడ్డి ధర్మేందర్ రెడ్డి,సునీల్ కుమార్,ప్రవీణ్ కుమార్,కోనేటి సాగర్, స్వామి,గుంటిపల్లి సంతోష్,మోటం రాజు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ బాధితులను ఆదుకోవాలి

## కలెక్టర్‌కు కాంగ్రెస్ పార్టీ వినతిపత్రం



మంచిర్యాల, సెప్టెంబర్ 20 (మనం న్యూస్): జిల్లాలోని చెన్నూర్, కోటపెల్లి, జైపూర్ మండలాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ద్వారా నష్ట పోతున్న వ్యవసాయ భూముల రైతులను ఆదుకుని, నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పిసిసి సభ్యులు నూకల రమేష్ కోటపెల్లి, మండల అధ్యక్షుడు మహేష్ ప్రసాద్ తివారిలు బాధితులలో కలిసి కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నాలుగు ఏళ్లలో ప్రతిసారి చిన్న వర్షాలు కురిసినా కాళేశ్వరం బ్యాక్ వాటర్ ద్వారా పంటలు, ఆస్తి నష్టం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ఇంత వరకు భూముల విషయంలోఎలాంటి దర్యాప్తు, సర్వే చేయకుండా కాలయాపన చేస్తూ పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పోడు చేసుకున్న భూములకు పట్టాలు ఇస్తే తెలంగాణ వచ్చాక అధికార బిఆర్ఎస్ పార్టీ ఆ పట్టాలను వెనక్కు తీసుకుంటోందని, వెంటనే ప్రభుత్వం చొరవతో పోడు కొట్టుకున్న భూములకి పట్టాలు ఇవ్వాలని కోరారు. గత 10 ఏళ్ల కాలంలో డబుల్ బెడ్రూం లు ఇస్తామని నియోజకవర్గంలో ఒక్కరికి కూడా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుర్మ రాజమల్లగౌడ్, నాయకులు బాపగౌడ్, నీలయ్య, గాంధీ రాంచెందేర్. పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, చెన్న నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్,ఈర్ల నారాయణ మరాఠీ శంకర్, రాయలింగు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆకుల అంజి, అసంపెల్లి శ్రీకాంత్,రామకృష్ణ, దినేష్ లాడెన్,విశాల్, నవీన్ సోషల్ మీడియా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ...

# కార్పొరేటర్ల ఇండ్లలో పనులా..?

### కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్ కలెక్టర్‌కు ఫిర్యాదు



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): నగర పాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా వేతనాలు పొందుతూ కార్పొరేటర్ల ఇండ్లలో పనులు చేస్తోన్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్ గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కార్పొరేటర్ల ఇండ్లలో పనులు చేస్తోన్న ఉద్యోగులు, కార్మికులను వారికి నిర్దేశించిన విధంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ లో రాజకీయ నాయకులు, కార్పొరేటర్ ల ఒత్తిడి తో అవసరం లేకున్న కూడా టౌన్ ప్లానింగ్, సానిటేషన్, హరిత హారం, ఫిల్టర్ బెడ్, వాటర్ సప్లై , వాటర్ పైప్ లైన్ లీకేజీ, ఎలక్ట్రికల్, ఎస్‌టిపి విభాగాల్లో నిబంధనలకు విరుద్ధంగా అవసర మున్న దానికి మించిన సంఖ్యలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించారని తెలిపారు. ఇలా నియమించుకున్న వారిలో నుంచి దాదాపుగా 100 నుంచి 120 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు బల్దియా నుంచి నెల నెల జీతం తీసుకొంటూ కార్పొరేటర్‌లు, అధికారుల ఇండ్లల్లో ఇంటి పని, వాహనాల డ్రైవర్ లుగా, కార్పొరేటర్ల ఆఫీసుల్లో, మునిసిపల్ కార్పొరేషన్ అద్దె వాహనాల డ్రైవర్ లుగా, ఇతర ప్రైవేటు ఉద్యోగాలు చేసుకొంటున్నారని పేర్కొన్నారు. బయట పనులు చేసుకుంటూ ప్రతి రోజూ హజరైనట్లు క్రమం తప్పకుండా అటెండెన్స్ లు వేసుకొంటున్నారని ఆరోపించారు. ఇఇఎస్ఎల్ కంపెని ఉద్యోగులు చేయాల్సిన పనులు, ఇతర ప్రజా ప్రతినిధుల ఇండ్లల్లో పనులు చేస్తున్న వారికి బల్దియా ఖజానా నుంచి ప్రతి నెల దాదాపుగా 15 లక్షల రూపాయల వరకు వేతనాల రూపంలో చెల్లిస్తున్నారని అబ్దుల్ రెహ్మాన్ పేర్కొన్నారు. బల్దియా ద్వారా వేతనాలు పొందుతూ ఇతర పనులు నిర్వహిస్తున్న వారిని గుర్తించి, తక్షణమే నిర్దేశించిన విధులు కేటాయించాలని, లేని పక్షంలో విధుల నుంచి తొలగించాలని ఆయన కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.



### ఇల్లంతకుంట మండలంలో

## గడప గడపకు కాంగ్రెస్

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): మండలంలోని చింతల కుంటపల్లె, తిప్పాపూర్ గ్రామాల్లో గురువారం డిసిసి అధ్యక్షులు కవ్వం పల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేసే సంక్షేమ పథకాలు, ప్రకటించిన గ్యారంటీల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రకటనలే తప్ప అభివృద్ధి జరిగిందేమీ లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలకు సత్యనారాయణ పార్టీ కండువాలు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### 11వ వేతన ఒప్పందాన్ని అడ్డుకుంటే బొగ్గు గనుల్లో

## దేశవ్యాప్త సమ్మె తప్పదు: సిఐటియు నేత రాజారెడ్డి



మంచిర్యాల, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందాన్ని అడ్డుకుంటే దేశవ్యాప్త బొగ్గు గనుల్లో మూడు రోజుల సమ్మె తప్పదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నేత రాజారెడ్డి హెచ్చరించారు. డిపిఈ మార్గదర్శకాలకు భిన్నంగా బొగ్గుగని కార్మికుల వేతనాల ఒప్పందం జరిగిందని , తమకంటే ఎక్కువ జీతాలు అందుతాయనే అక్కసుతో అధికారులు అడ్డు పడే ప్రయత్నం చేస్తున్నారని , ఇది సరైంది కాదనిన్నారు. బొగ్గు గని కార్మికులకు జూన్ 2023 నుంచి ఒప్పందం అమలవుతున్న తరుణం లో అధికారుల సంఘం జబల్పూర్ హై కోర్టులో కేసు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని, సమ్మె జరిగితే దానికి వారే భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. సిఐటియు మొదటి నుంచి డి.పి.ఈ మార్గదర్శకాలను సవరించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోలేదని, ఆ మార్గదర్శకాలను అడ్డుపెట్టుకుని కార్మికుల వేతన ఒప్పందాన్ని ఆపే ప్రయత్నం ఏమిటని అధికారుల సంఘాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ సంబంధిత మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకుని డి.పి.ఈ .మార్గదర్శకాలను సవరించాలని కోరారు. అధికారులు కార్మికుల వేతన ఒప్పందాన్ని అడ్డు కునే విషయంలో జాతీయ కార్మిక సంఘాలైన సి.ఐ.టి.యు , ఏ.ఐ.టి.యు.సి, ఐ, .ఎన్.టి.యు.సి.,బి.ఎం.ఎస్.,హెచ్.ఎం.ఎస్.,లు ఏకమై ఇప్పటికే దేశవ్యాప్త బొగ్గు గనుల్లో అక్టోబర్ 5,6,7 తేదీల్లో మూడు రోజుల సమ్మెకు సిద్ధం అవుతున్నాయన్నారు.బొగ్గు గని కార్మికుల జీతాల విషయంలో భవిష్యత్తులో ఎలాంటి ఆటంకం ఎదురైనా కార్మికుల ఆగ్రహానికి గురవుతారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికనా అధికారుల సంఘం ఎలాంటి ప్రయత్నాలు మానుకుని వారి వేతనాల విషయాన్ని చూసుకోవాలని , కార్మికుల జోలికి రావద్దని సలహా ఇచ్చారు .

## కాకతీయ కాలువలో న్యాయవాది గల్లంతు



తిమ్మాపూర్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన న్యాయవాది ద్యావనపల్లి వేణుగోపాల్ రావు (43) తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి సమీపంలోని కాకతీయ కెనాల్ కాలువలో గల్లంతయ్యారు. బుధవారం మధ్యాహ్నం నుంచి ఆయన కనిపించకపోగా కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. గురువారం కాకతీయ కెనాల్ వద్ద ఆయన ద్విచక్ర వాహనం, చెప్పులు లభ్యం కావడంతో పోలీసులు కాలువలో గల్లంతై నట్లుగా అనుమానంతో వెంటనే కెనాల్ గేట్లను మూసివేసి గాలింపు చర్యలు చేపట్టారు.



### తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

## స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

రామగిరి,సెప్టెంబర్ 21 మనం న్యూస్ : స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా సెంటనరికాలనీ తెలంగాణ సెంటరులో ఫోటోకు దండవేసి,పూలతో ఘనంగా నివాళి ఆర్పించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధన కోసం తొలిదశ,మలిదశ ఉద్యమంలో వారి పోరాటం,తన పదవిని తృణపాయంగా త్యాగం చేసి చివరిదశలో ఇల్లును తెలంగాణ ఉద్యమ కార్యాలయానికి ఇచ్చి,అందరికి స్ఫూర్తినిచ్చిన మహానుబావుడు తెలంగాణ జాతిపిత గా పిలుస్తూన్నామని,అలాగే తన పద్మశాలికోసం హైదరాబాద్ నారాయణగూడలో పద్మశాలి భవనానికి పునాదివేసి,నిర్మాణం చేయించిన పద్మశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని పలువురు కొనియాడారన్నారు. ఈ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్ష–కార్యదర్శులు తుమ్మ మధుసూధన్,కొలిపాక సారయ్య, సహాయ కార్యదర్శి వేముల సతీష్ కుమార్, రామగిరి బిసి సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు అండ్ పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు బండారి సదానందం, రామగిరి మండల పద్మశాలి అధ్యక్షులు కుంట శ్యాంకుమార్, మంథని బియస్పి నాయకులు జనగామ రవీందర్,భాజాపా నాయకులు కుంట చక్రవర్తి,మాజీ ఉపసర్పంచ్ ముచ్చకుర్తి శ్రీనివాస్,పద్మశాలి నాయకులు తాటికొండ రాజమల్లు,వేముల మల్లయ్య, దూడం కుమారస్వామి,బొద్దుల వెంకటరమణ ఒడ్నాల రాధాకిషన్,కట్ల శ్రీధర్,పర్శ రాజమల్లు,అల్లి వెంకటేష్ ,కొలిపాక తిరుపతి,కట్ల భరత్,బూర్ల సతీష్,కొలిపాక కుమారస్వామి,కొట్టె నాగరాజు,మోనకపెల్లి సమ్మయ్య, కొట్టె నాగరాజు,తదితరలు పాల్గొన్నారు.

## మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ప్రారంభమైన వైద్య సేవలు




మంచిర్యాల, సెప్టెంబర్ 21 ( మనం న్యూస్ ) : జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం వైద్య సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఆసుపత్రిలో సేవలు నిలిచి పోగా రెండు నెలలుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రసూతి సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి శిథిలావస్థలో ఉండటం, గదుల సమస్య, పడకల కొరత తదితర కారణాలతో తీవ్ర ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. ప్రస్తుతం వర్షాలు లేకపోవడం తో తిరిగి అన్ని ఏర్పాట్లు చేసి రోగులకు మాతా శిశు సంరక్షణ కేంద్రంను అందుబాటులోకి తెచ్చారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గర్భిణులు, బాలింతలు, శిశు వుల కోసం ప్రత్యేక ఆసుపత్రి ఉండాలనే తలంపుతో జిల్లా కేంద్రంలో ఎంసీహెచ్కు శ్రీకారం చుట్టారు. ప్రత్యేక ఆసుపత్రి ఏర్పాటైతే సౌకర్యాలు మెరుగుపడి మెరుగైన వైద్యం అందుతుందని ఇక్కడ మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు . దాదాపు రూ.17.50 కోట్ల అంచనా వ్యయంతో జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్డులో గల భూదాన్ భూముల్లో ఆసుపత్రి భవనాన్ని నిర్మించారు. దాదాపు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని భవన నిర్మాణం కోసం కేటాయించారు. దీనికి అదనంగా రోడ్లు, ప్రహరీ, ఇతర పనులకు దాదాపు మరో రూ.2 కోట్లను కేటాయించారు. భవన నిర్మాణం పూర్తి చేసుకోగా మార్చి 4వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్రావు ఆసుపత్రిని లాంఛనంగా ప్రారంభిం చారు. ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన అధునాతన పరికరాలతో పాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. రవాణా సౌకర్యం కొంత మేర ఇబ్బంది ఉన్నప్పటికీ గర్భిణులు, బాలింతలు, శిశువుల చికిత్స కోసం బారులుగా వస్తున్నారు . సవ్యంగానే చికిత్స అందించిన ప్పటికి అపుడప్పుడు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద రూపంలో ఆసుపత్రిని ప్రమాదంలోకి నెదుతున్నది . ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తడం, గోదావరి ఉప్పొంగి భారీ వరద ఆసుపత్రి భవనాన్ని ముంచెత్తుతున్నటంతో వైద్య సేవలు నిలిచి పోతున్నాయి . దీనికి శాశ్వత పరిష్కారం ఆలోచించి వైద్య సేవలు ఆగిపోకుండా చూడాలని పలువురు ప్రభుత్వాని కోరుతున్నారు.

## గోపూజ నిర్వహించిన గాంధీనగర్ గణపతి ఉత్సవ కమిటీ



సుల్తానాబాద్,సెప్టెంబర్ 21 మనం న్యూస్ : గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటాయన్నారు. పురోహితులు శంకర్ శర్మ,సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పదవ వార్డు గాంధీనగర్ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం గోపూజ నిర్వహించారు. ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గత 45 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో నాల్గవ రోజు గోపూజ నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గోమాత ఆశీస్సులు పొందారు.గోమాత చుట్టూ ప్రదక్షిణాలు చేసారు. ఈ సందర్భంగా పూజారి శంకర శర్మ మాట్లాడుతూ హైందవ సంప్రదాయం ప్రకారం హిందువులు పూజించే 33 కోట్ల దేవత మూర్తులు గోమాతలో కొలువై ఉంటారని ఉంటారని అన్నారు. గోమాతను పూజిస్తే దేవత లందరిని పూజించినట్లు అని,ప్రతి ఒక్కరు గోమాతను పూజించాలని అన్నారు. గోమాతకు ప్రజలు గరిక,బెల్లం,నువ్వులు,నైవేద్యంగా పెట్టారని, నూతన వస్త్రంతో గోమాతకు ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అనుమల అరుణ బాపురావు,ఆదర్శ యూత్ సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలలో డీజేలను వాడినట్లైతే కఠిన చర్యలు

### సుల్తానాబాద్ ఎస్సై విజేందర్



సుల్తానాబాద్,సెప్టెంబర్ 21 మనం న్యూస్ : వినాయక చవితి ఉత్సవాల్లో డీజేలను వాడినల్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సుల్తానాబాద్ ఎస్సై విజేందర్ డీజే నిర్వాహకులకు హెచ్చరించారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని డీజే నిర్వాహకులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీస్ శాఖ నిబంధనల మేరకు వినాయక చవితి ఉత్సవాలలో డీజేలను నిసేధించడం జరిగిందని నిర్వాహకులకు ఎస్సై వివరించారు.ఎక్కడైనా డీజేలు నిర్వహించినట్లు కనిపించిపట్లయితే కఠిన చర్యలతో పాటు డీజేలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముందస్తు చర్యలలో భాగంగా డీజే నిర్వాహకులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

## ఘనంగా ప్రేమ్‌సాగర్ రావు జన్మదిన వేడుకలు



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 21(మనం న్యూస్ ): ఎఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్, జిల్లా ఉపాధ్యక్షులు చెల్లా నాగభూషణం,జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్,బీసీ సెల్ అధ్యక్షుడు చారి, మడి పల్లి స్వామి, రాందేని వెంకటేష్, శాతరాజు రాజేష్, నవాబ్ ఖాన్, రాజు, శ్రీనివాస్, రంజిత్ సింగ్, వెంకట్ స్వామి, అమీర్ ఖాన్,హాజీ, సత్తన్న, రవీందర్,నాగార్జున, విజయ్, అజీమ్, అన్వర్, మన్సూర్, మహేష్, కాంతన్న, ప్రసాద్, నాగార్జున, వెంకటేష్, సునీత,సరిత కుమారి,మనోహర్,దిలీప్ రాకేష్,కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# 23 నెలలు ఏరియర్స్ చెక్కుల అందజేసిన జిఎంలు

రామగిరి,సెప్టెంబర్ 21 మనం న్యూస్ : రామగుండం-3 మరియు అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు 11వ వేజి బోర్డుకు సంబంధించిన 23 నెలల బకాయి వేతనం (ఏరియర్స్)లో అత్యధికంగా ఏరియర్స్ పొందిన ఉద్యోగులు ఏఎల్పి నుండి అప్పల లక్ష్మీ నారాయణ, ఎన్.మల్లారెడ్డి,ఓసిపి-1 నుండి ఆర్.మనోహరవర్మ, బి.మహేందర్‌రెడ్డి,ఓసిపి-2 నుండి ఏ.తిరుపతిరావు,జి.తిరుపతిలను గురువారము జిఎం కార్యాలయము జరిగిన కార్యక్రమంలో జీఎం ఆర్జీ-3 ఎన్.సుధాకర రావు,ఏపిఏ జిఎం కే.వెంకటేశ్వర్లు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ గౌరవ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఐఎఎస్ ఆదేశాల మేరకు 23 నెలల ఏరియర్స్ బకాయిలను ఒకే దఫా అందజేయడం జరుగుతందుని,డబ్బులను వృధా చేయకుండా చూసుకొని, జాగ్రత్తగా వాడుకోవాలని,అలాగే భవిష్యత్ తరాల వారికి మీరు ఆదర్శంగా ఉంటూ,పెరిగిన వేతనాలకు తగ్గట్టుగా విధి నిర్వహణలో పనిచేస్తూ,కంపెనీ నిర్ధేశించిన లక్షా ్యలను సాధించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అందరము కలిసికట్టుగా పనిచేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని,అత్యధిక ఏరియర్స్ చెక్కులను అందుకున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం,ఎస్ఓటు జిఎంలు డి.బైద్య, జి.రఘుపతి,ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు,ప్రాజెక్ట్ అధికారులు కే.నాగేశ్వరరావు,కె.రాజేందర్,డీజీఎం ఐఈడి కే.చంద్రశేఖర్,ఏరియా సర్వే అధికారి



జైనుల్లా బాద్దీన్,పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్‌రెడ్డి,టీబీజీకేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య, ఏఐటియూసి ప్రతినిధి ఎంఆర్‌సి రెడ్డి,హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్,ఐఎన్‌టి యు సి ప్రతినిధి జి.తిరుపతి,సిఐటియుసి ప్రతినిధి వేణుగోపాల్,బిఎంఎస్ ప్రతినిధి వేణుగోపాల్‌లతో పాటు వివిధ విభాగాల అధిపతులు,అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంచుకోవాలి



సుల్తానాబాద్,సెప్టెంబర్ 21 మనం న్యూస్ : పిల్లలు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంచుకోవాలని గర్రెపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ పేర్కొన్నారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి పోటీలలో సత్తాచాటి జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థులు అండర్ 17 విభాగంలో కబడ్డీ లో కె.అజయ్,షాట్ పుట్ అండ్ లాంగ్ జంప్‌లో మహేష్,వాలీబాల్ లో సిద్ధార్థ అలాగే అండర్ 17 బాలికల విభాగంలో వాలీబాల్ లో హన్సిక ఖోఖో లో అక్షిత,అండర్ 14 బాయ్స్ విభాగం లో కబడ్డిలో సాయికిరణ్,వాలీబాల్‌లో

### ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్

### గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు జోనల్, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సాయిచరణ్,అండర్ 14 గర్ల్స్ విభాగం లో కబడ్డి లో శ్రీనిధి ఎంపికయ్యారు. అలాగే అథ్లెటిక్స్ అసోసియేషన్ గేమ్స్‌లో రామగుండంలో జరిగిన అండర్ 14 లాంగ్ జంప్‌లో సాత్విక్ జిల్లాస్థాయి లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జోనల్ స్థాయికి,రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను,ఫీజికల్ డైరెక్టర్ వెంకటలక్ష్మీలను కళాశాల ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ అభినించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంచుకోవాలని అలాగే క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని,ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారులకి ప్రత్యేక అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే స్థానిక సుల్తానాబాద్ ఎంపిడివో హాల్ లో,ఎంఈవో ఆధ్వర్యంలో ఫ్యూచర్ ఓటర్స్ అండ్ ఫ్రీ ఎలక్షన్స్ అనే థీమ్‌పై పిఓఈఓం కాంపిటీషన్ విభాగం లోఎస్ సాహితి రాణి ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్,సీనియర్ పీజీటీ బిక్షంలు అభినందనలు తెలియజేస్తూ సోషల్ పీజీటీ లైన కుమారస్వామి,టి.శ్రీనివాస్,ఫర్హీన్ అఫ్సర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# నకిలీ బాప్టిజం సర్టిఫికెట్లు జారీ చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

### జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్

కరీంనగర్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): దొంగ బాప్టిజం సర్టిఫికెట్లను సృష్టించి రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ స్కూళ్లలో సీట్లతో పాటు క్రిష్టియన్ మైనారిటి ఫైనాన్స్ కార్పొరేషన్‌లో లక్ష రూపాయల సబ్సిడి గ్రాంట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు, బాప్టిజం సర్టిఫికెట్స్ జారీ చేసిన వారి మీద సమగ్ర విచారణ చేసి చట్టపరంగా చర్యలు చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి. తాజుద్దీన్ డిమాండ్ చేశారు. గురువారం సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మైనారిటీ స్కూళ్లల్లో విద్యార్థులకు సీట్లతో పాటు మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా క్రిస్టియన్ మైనారిటీల ఆర్థిక స్వావలంబన కొరకు వంద శాతం సబ్సిడీతో కూడిన లక్ష రూపాయల గ్రాంటును క్రిస్టియన్ మైనారిటీల నుంచి దరఖాస్తులను స్వీకరించారన్నారు. అయితే ఈ లక్ష రూపాయల సబ్సిడీల కొరకు బిసి-సి సర్టిఫికెట్స్ కలిగిన క్రిస్టియన్ మైనారిటీలు దరఖాస్తు చేసుకోవాల్సి ఉండగా చాలా వరకు ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు, దళిత బందుకు గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కొంతమంది చర్చిల ఫాదర్స్, పాస్టర్లతో కుమ్మక్కై బాప్టిజం తీసుకున్నామని , తాము క్రిస్టియ న్లమని పేర్కొంటూ దొంగ బాప్టిజం సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకున్నట్లు తెలి పారు. ఈ బాప్టిజం సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకొని నిజమైన క్రిస్టియన్ మైనారి టీల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ విషయమై సర్టిఫికెట్ జారీ చేసిన చర్చిల మీద, చర్చి పాస్టర్ల మీద సమగ్రమైన విచారణ చేసి బిసి-సి సర్టిఫికెట్ ఉన్న నిజమైన క్రిస్టియన్ మైనారిటీలకు న్యాయం చేకూర్చి వారిని ఆదుకోవాలని తాజుద్దీన్ కోరారు. ఈ సమావేశంలో సిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ సయ్యద్ అఖీల్, తమ్మడి ఎజ్రాదేవ్, లయిక్ ఖాద్రి, ఎండి.ఖలిం, బొబ్బిలి విక్టర్, అబ్దుల్ కరీం, నెహాల్ అహ్మద్, ఎండి.సాజీద్, ఎండి.బషీర్, అబ్దుల్ భారీ, హనీఫ్, ఇమ్రాన్, ఎండి.నదీమ్, శానిష్ తదితరులు పాల్గొన్నారు.



# చెన్నూరులో రజాకార్ల పాలన సాగుతోంది

## మాజీ విప్ నల్లాల ఓదెలు

మందమర్రి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): చెన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుమన్ రజాకార్ల తరహాలో పాలన కొనసాగిస్తూ, నియంతలా వ్యవహరిస్తూ అభివృద్ధి శూన్యం చేస్తున్నారని మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు ఆరోపించారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ మారినందుకు చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు, తన అభిమానులకు క్షమాపణలు తెలిపారు, చెన్నూర్ ను పట్టిపీడిస్తున్న ఒక రజాకార్ ను ఎదుర్కొనేందుకే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తనను ఆయుధంగా మల్చుకోవాలనుకున్నారు కానీ బిఆర్ఎస్ మోసాలు, పొరపాట్ల వల్ల తడబాటుకు గురయ్యానన్నారు. ఇప్పుడు రజాకార్ పై, ఆ రజాకర్ ను మన పైకి పంపిన ఆధునిక నిజాం పై పోరాడేందుకు చెన్నూర్ నియోజకవర్గ ప్రజల చేతిలో పదునయిన ఆయుధంగా మారేందుకు తెగింపుతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. గత ఎన్నికల్లో తనను కాదని, సుమన్ కు టికెట్ ఇచ్చారని అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహించి, సుమన్ కు మద్దతిచ్చి గెలిపించానన్నారు. సుమన్ గెల్చిన మరునాటి నుండే అతని నియంత పోకడలు మొదలయ్యాయన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులను గంజిలో ఈగల్లెక్క తీసివెయ్యడం, ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో తనను పోటీ చేయాలని ఒత్తిడి చేశారన్నారు. ఆత్మ గౌరవ పోరాటాలు, అస్తిత్వ పోరాటాలు, మరీ ముఖ్యంగా వలస పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ సాధనకు పోరాడిన తాను సుమన్ నియంత పోకడలను సహించలేక అధిష్టానానికి తోచిన మార్గాల ద్వారా తెలియజేసినా పట్టించుకోలేదని వివరించారు. సుమన్ తనను కూడా రాజకీయంగా నిర్వీర్యుణ్ణి చేయాలని చూశారని, దీంతోనే చెన్నూర్ నియోజకవర్గంలో స్థానికేతరుణ్ణి తరిమి కొట్టేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని ఓదెలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వడమే కాదు, సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ ఉద్యమకారులను మోసం చేసి, చివరకు పార్టీ పేరులో కూడా తెలంగాణ పేరును తీసివేసిన పార్టీలో వుండటం కంటే తెలంగాణ ఉద్యమకారులను, ప్రజలను గౌరవించిన కాంగ్రెస్ లో చేరడమే మేలని కాంగ్రెస్ లో చేరానని తెలిపారు.

ప్రాణం ఉన్నంతవరకు నా కాంగ్రెస్ లో వుంటానని ప్రమాణం చేశారు. తనను అక్కున చేర్చుకుని కాంగ్రెస్ లో చేర్చుకున్న పీ.సి.సి. అధ్యకుడు రేవంత్ రెడ్డి ప్రచార కమిటీ పొంగులేటి శ్రీనివాస్ కు ఇతర రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులకు వెన్నంటి ఉన్న చిరకాల మిత్రుడు దుర్గం నరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప సుమన్ చేసింది ఏమీ లేదన్నారు. బెదిరింపు ధోరణితో చెన్నూరు ప్రజలను వంచిస్తున్న సుమన్ చెన్నూరు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని చెమట చుక్కనని చెప్పి కోట్లు సంపాదించారని ఆయన ఆరోపించారు. సుమన్ చెప్పే అభివృద్ధి పనులన్నీ నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు అయినవేనని దీనిపై సుమన్ బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. బంగారు తెలంగాణ చేస్తానని చెప్పిన కేసీఆర్ ఆయన కుటుంబాన్ని మాత్రమే బంగారంగా మార్చుకున్నాడు తప్ప



తెలంగాణను కాదని కెసిఆర్ నియంతగా మారి ప్రజాస్వామిక వాతావరణం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ చిన్న కొడుకుని చెప్పుకునే సుమన్ రావు చెన్నూరుగబెట్టింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. అక్కడ పెద్ద దొరకు పాలేరుగా మారి తెలంగాణ ప్రజలను దొరకు తాకట్టు పెట్టారని చిన్న దొరను విమర్శించారు. ప్రజల అభీష్ట మేరకు నేను కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నానని జీవితాంతం కాంగ్రెస్ లోనే ఉంటానని చెన్నూరు ప్రజల సేవ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆదరించి టికెట్ ఇస్తే ప్రజా సేవకుడిగా పని చేస్తానని అలాగే టికెట్ ఇవ్వకపోయినా కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, నాయకులు దుర్గం నరేష్. ఎండి ఇబ్రహీం. ప్రభాకర్. బచ్చలి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓబిసి బిల్లును పార్లమెంట్‌లో తక్షణమే ప్రవేశపెట్టాలి

## బిసి సంఘాల నేతలు డిమాండ్

కరీంనగర్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): ఓబిసి బిల్లును పార్లమెంట్ లో తక్షణమే ప్రవేశపెట్టి ఆమోదించాలని బిసి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ లో బిసి సంఘాల సమన్వయకర్త బిజిగిరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆ సంఘం నేతలు మాట్లాడుతూ చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ల బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీలకు అన్యాయం చేయడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగదని సూచించారు. సమాజంలో అత్యధిక శాతం జనాభా గల బీసీల కుల గణన చేపట్టి పార్లమెంట్ లో బిల్లు పెట్టాలని ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. భారతదేశానికి ప్రధానమంత్రి నరేందర్ మోడీ బీసీ అయినప్పటికీ కూడా ఇప్పటివరకు కేంద్ర క్యాబినెట్లో బిజెపి ప్రభుత్వం కనీసం బీసీ బిల్లు ఆమోదించకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి 33 శాతం మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు మహిళా బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టడం హర్షించదగ్గ పరిణామం అయితే అందులో ఓబీసీలకు రావాల్సిన కోటా అమలు చేయాల్సిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఓబీసీలకు అన్యాయం జరిగితే బీసీ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన ఉద్యమం మాదిరిగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇప్పటికైనా బీసీలకు చట్టసభల్లో 50 శాతం



రిజర్వేషన్ కల్పించి బీసీలను రాజ్యాధికార దిశగా ముందు ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..త్వరలో కరీంనగర్ జిల్లాలో ఉమ్మడి జిల్లా బీసీ నేతలతో కలుపుకొని సదస్సు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత గౌడ సంఘం యూత్ అధ్యక్షుడు గొడిశాల రమేష్ గౌడ్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు సర్దార్ రణధీర్ సింగ్ రాణా, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య,పద్మశాలి సంఘం ప్రతినిధి వొడ్నాల రాజు, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు సదానందం, ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక శ్రీనివాస్,బీసీ సంఘాల నేతలు ఆంజనేయ స్వామి, సాన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల అవగాహన నాటికల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 21(మనం న్యూస్): పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లా ఎన్నికల అధికారులు నిర్వహించిన స్వీప్ నాటక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నాటక పోటీల్లో సీనియర్ విభాగంలో కళాశాలకు చెందిన విజయ్, చందు, శైలజ,సిద్దార్థ శరణ్యల ఆధ్వర్యంలో నాలుగు నాటికలను ప్రదర్శించి అబ్బురపరిచారు . 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవడం, ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు తనిఖీ చేసుకోవాలని సందేశం వచ్చేలా విద్యార్థులు ప్రదర్శించిన నాటికలకు మంచి ఆదరణ లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఓజా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారులు, కళాశాల కో–ఆర్డినేటర్ డాక్టర్ తన్నీరు సురేష్. నోడల్ అధికారి సంధ్యారాణి, అధ్యాపకులు సవిత ,రామంచంద్రం పాల్గొన్నారు.

# ప్రజాసేవ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

**- ఎన్నికల బరిలో ఉంటానని నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు**

**: బొమ్మకల్ సర్పంచ్ పురుమళ్ళ శ్రీనివాస్**

కొత్తపల్లి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): ప్రజాసేవ కోసం తాను ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నానని, నిరంతరం ప్రజల కోసమే పాటుపడతానని బొమ్మకల్ సర్పంచ్ పురుమల్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గ నియోజకవర్గం నుంచి పోటీలో ఉంటాననే తన పై పలువురు కుట్రలకు పాల్పడుతూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ని



తప్పుడు ప్రచారాలు సృష్టించినా ప్రజలు నమ్మరని తెలిపారు. తాను బొమ్మకల్ గ్రామ సర్పంచ్ గా ఎన్నిసార్లు గెలిచానో కూడా వారికి తెలుసని, తాను ఒక సర్పంచ్ గా బొమ్మకల్ గ్రామ ప్రజలకు ఎంత మేలు చేసానో అలాగే గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధిలోకి తీసుకువచ్చానో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. తన సేవలను చూసి తన సతీమణి పురుమల్ల లలితను కూడా ప్రజలు జడ్పీటిసి సభ్యురాలిగా గెలిపించారని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇప్పటివరకు వీలైనంత వరకు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేస్తూనే వస్తున్నానని స్పష్టం చేశారు.

ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం ప్రజల నుండి నన్ను దూరం చేయడానికి ఎన్ని ప్రయత్నాలు, కుట్రలు చేసిన, తప్పుడు కేసులు ఎన్ని లేవనెత్తిన సరే ప్రజల కోసం ఎంత దూరం అయినా వెళ్తానని, చివరకు జైలుకు వెళ్లడానికైనా సిద్ధమని ప్రకటించారు.

## మండల స్థాయి పాఠశాలల క్రీడలను ప్రారంభించిన ఎంపిపి శ్రీలత



కొత్తపల్లి, సెప్టెంబర్ 21( మనం న్యూస్): స్థానిక అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి పాఠశాలల క్రీడా ఎంపిక పోటీలను ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్, మున్సిపల్ చైర్మన్ రుద్రరాజుతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్ 14, 17 బాలికల విభాగాల్లో పోటీలు జరుగనున్నాయి. పోటీలు ప్రారంభించిన అనంతరం శ్రీలత మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, ఎంఈఓ మధుసూదనాచారి, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ పోతన శ్రీనివాస్, మండల క్రీడా కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, హరీష్, రవి, సందీప్‌సింగ్, ఇంద్రజిత్ సింగ్, రాజబాబు, మహేందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్టు

### కిలోన్నర గంజాయి, 89 సెల్ ఫోన్‌లు స్వాధీనం

కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): రద్దీగా ఉండే ప్రాంతాల్లో సెల్ ఫోన్‌లు దొంగిలించడంతో పాటు గంజాయి విక్రయాలకు పాల్పడుతోన్న ముఠాలోని నలుగురు సభ్యులను గురువారం కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఎసిపి మాధవి విలేకరుల సమావేశంలో వారి వివరాలు వెల్లడించారు. ఆమె కథనం మేరకు.. దొంగల ముఠా నగరంలో ప్రవేశించిందన్న సమాచారంతో బస్టాండ్ సమీపంలో మాధవి ఆధ్వర్యంలోఇన్స్‌పెక్టర్ లు లింగమూర్తి, పుల్లయ్య, ఎస్సై మధుకర్, హెడ్ కానిస్టేబుల్ సురేంద్రపాల్, కానిస్టేబుల్ రాజు, తిరుపతి, వన్‌టౌన్ ఎస్సై ఎం.స్వామి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్టో కారును ఆపి తనిఖీ చేస్తుండగా అందులో ఉన్న నలుగురు యువకుల వద్ద గంజాయి, సెల్‌ఫోన్‌లతో పాటు నగదు లభ్యమైంది. వారి వద్ద నుంచి కిలోన్నర గంజాయి, 89 సెల్ ఫోన్‌లు, 45వేల రూపాయల నగదు, ఆల్టో కారుతో పాటు గొడ్డలిని స్వాధీనపరుచుకున్నారు. అనంతరం వారిని విచారించగా సదరు నిందితులు ఎల్లప్ప, శ్రీను, శివ, మురళిగా తేలింది. వారితో పాటు చిన్నా, లక్ష్మి అనే ఇద్దరు ముఠాగా ఏర్పడి, జనం రద్దీగా ఉన్న ప్రాంతాల్లో సెల్ ఫోన్‌లు దొంగిలించి, ఇతర రాష్ట్రాల్లో విక్రయించి సొమ్ము చేసుకునే వారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయి కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లో గుట్టుగా అమ్మి సొమ్ము చేసుకోవడం పనిగా పెట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా కరీంనగర్, దుబ్బాక, కామారెడ్డి, వేములవాడతో పాటు ఇతర ప్రదేశాల్లో దొంగిలించిన సెల్ ఫోన్‌లతో పాటు గంజాయిని మహారాష్ట్ర లోని నాగపూర్‌లో విక్రయించేందుకు ఆ ముఠాలోని నలుగురు కలిసి కారులో వెళుతుండగా పోలీసులకు చిక్కారు. ఈ నేరానికి సంబంధించి కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి నలుగురిని రిమాండుకు పంపారు. మరో ఇద్దరి నిందితులను కూడా త్వరలోనే పట్టుకుని రిమాండుకు తరలిస్తామని మాధవి తెలిపారు.



## సెల్ టవర్ ఎక్కి వ్యక్తి ఆత్మహత్యాయత్నం



వెల్గటూర్, సెప్టెంబర్ 21(మనం న్యూస్): మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన మేకల ప్రభాకర్ గ్రామంలోని విద్యుత్ టవర్ ఎక్కి హల్చల్ చేసిన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం అర్నకొండ గ్రామానికి చెందిన లావణ్య తో 6 సంవత్సరాల క్రితం వివాహం కాగా తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయని గతంలో చొప్పదండి,వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో కేసు లు కాగా, పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతిలు నిర్వహించినా భార్య కాపురానికి రావడం లేదని, తన భార్య తరపు బంధువులు కూడా వేధిస్తున్నారని, చివరికి పోలీసులు కూడా తన భార్య కే వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణ నేపథ్యంలో గురువారం గ్రామంలోని విద్యుత్ టవర్ ఎక్కి హల్చల్ చేశాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ శ్వేత గ్రామానికి చేరుకొని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రభాకర్ కిందికి దిగాడు. విషయం తెలుసుకున్న ధర్మపురి సీఐ భార్యాభర్తలు ఇరువురికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో వివాదానికి ఫుల్ స్టాప్ పడింది.




### అగ్రవర్ణాల మహిళలకు అధికారం కట్టబెట్టడానికే మహిళా బిల్లు

### ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీష్ గౌడ్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): అగ్రవర్ణాల మహిళలకు అధికారం కట్టబెట్టడానికే కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశపెట్టిందని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీష్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా బిల్లుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు అసెంబ్లీలో అధికారంలో ఉన్న అగ్రవర్ణాల నేతలకు బదులు అగ్రవర్ణాల మహిళలకే అధికారం కట్టబెట్టాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 33శాతం మహిళా బిల్లును తీసుకొచ్చిందన్నారు. దీనివల్ల దొరల స్థానంలో దొరసానులు రాజ్యమేలుతారని, సమాజంలో ఉన్న 93 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎ,స్టీ మైనార్టీ మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళా బిల్లును వెంటనే వెనక్కి తీసుకొని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు ఉప కోటాను ప్రకటించాలని ధర్మ సమాజ్ పార్టీ పక్షాన ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు పరమేశ్వరి, ఉపాధ్యక్షుడు ఎడపల్లి బాబు, కార్యదర్శి అరుణ్, నాయకులు సతీష్, సురేష్, మధు, విక్రమ్, ప్రసాద్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సిఐ డిపోను సందర్శించిన మీడియా ప్రతినిధులు





జమ్మికుంట, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): స్థానిక భారత ఆహార సంస్థ డిపోను గురువారం కరీంనగర్ జిల్లా మీడియా ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వి. కుళ్ళాయప్ప నాయక్ వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ జరుగుతున్న ధాన్యం సేకరణ, శాస్త్రీయ పద్ధతిలో భద్రపరిచే విధానం, ఆహారధాన్యాల సరఫరా, పోషణీకరణ ఆహార భద్రత కొరకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు, టివి ఛానళ్ల ప్రతినిధులు, క్వాలిటీ మేనేజర్ ప్రకాష్, మేనేజర్లు శ్రీధర్, వెంకటనారాయణ, ఆనంద్, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

### నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో

# రాజ్యమేలుతోన్న నిర్లక్ష్యం





**- వ్యాధి నిర్ధారణ పరీక్ష నివేదికల కోసం రోగుల పడిగాపులు**

**- రిపోర్టుల కోసం వెళ్తే.. కేసుల పేరిట సిబ్బంది బెదిరింపులు**

**- రిపోర్టులు రాక, వైద్య సేవలందక నానా యాతనలు**

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్)ః ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్ని పథకాలు రూపొందించిన క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది అలసత్వం కారణంగా అవి ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాయి. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలందించాలని రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి అధునాతన ఆస్పత్రులు, దేశంలో ఎక్కడా లేని విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నా సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా తయారైంది. కోట్లాది రూపాయలు వెచ్చింది ఆధునీకరించిన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్దేశించిన మేర సౌకర్యాలందక, అక్కడకు వచ్చిన రోగులు, వారి బంధువులు నానా అవస్థల పాలవుతున్నారు. సిబ్బంది నిర్లక్ష్య వైఖరి, అధికారుల పర్యవేక్షణా లోపం వల్ల ఇక్కడకు వస్తోన్న వారికి ఇబ్బందులు తప్పడం లేదు.నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని కోట్లాది రూపాయలు వెచ్చింది ఆధునిక హంగులతో ఏడు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా 54 రకాల రక్త పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా టీ హబ్ అనే రక్త పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధుల ప్రకటనలు నమ్మిన ప్రజలు మెరుగైన వైద్య సేవలు అందు తాయనే ఆశతో ప్రతిరోజు వేల సంఖ్యలోప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైపు పరుగులు తీస్తున్నారు. అయితే ఎంతో ఆశతో వచ్చిన రోగు లకు కనీసం సకాలంలో రోగ నిర్ధారణ పరీక్షలు చేసి వాటి నివేదికలను కూడా అందించడం లేదు. దీంతో వారందించే రిపోర్టుల కోసం రోగులు, వారి బంధువులు రోజుల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి దాపురించింది. నిజానికి ప్రతిరోజు టీ హబ్ లో ఆధునిక పరికరాలతో ప్రత్యేకంగా రక్త పరీక్షలు సంబంధించి యంత్రాలు ఉన్నప్పటికీ దాని సామర్థ్యం మేరకు రక్త పరీక్షలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కనీస పరీక్షలైన సిబిపి, ఆర్‌బిఎస్, బ్లడ్ యూరియా, సిరం క్రియేటినైన్, ఎల్ఎఫ్‌టి, వైడల్ తో పాటు 54 రకాల రక్త పరీక్షలు కేవలం రెండు గంటల్లోనే రోగులకు రిపోర్ట్ లు అందించే యంత్రాలు





ఉన్నప్పటికీ సిబ్బంది, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్ల రోగులకు సకాలంలో రిపోర్టులు అందక పడిగాపులు కాస్తున్నారు. వివిధ వ్యాధుల బారిన పడి ఈ ఆస్పత్రిలో వివిధ రకాల విభాగాల్లో చేరిన రోగులు, వారి బంధువులు రిపోర్డులు అందక, దానికి సంబంధించి వైద్య సలహాలు, సేవలు అందక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సకాలంలో రిపోర్టులందక వ్యాధి మరింత ముదిరి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్న ఘటనలు చోటుచేసుకుంటు న్నాయని పలువురు వాపోతున్నారు. ఆస్పత్రిలో ఇలాంటి పరిస్థితులు నెలకొంటే, రోగులకు అత్యవసర సమయంలో ఎలాంటి చికిత్సలు అందిస్తారని ప్రశ్నిస్తున్నారు. రోగికి సంబంధించిన రక్త పరీక్షల రిపోర్టు ఇవ్వాలని సంబంధిత సిబ్బందికి గాని వైద్యులకు గాని ప్రశ్నిస్తే తమపై దౌర్జన్యానికి వస్తున్నారా....? సమయం పడుతుంది మేమేం చేయాలే...? మీ ఒక్కరే రక్త పరీక్షలు ఉన్నాయా..? వేల సంఖ్యలో ఉన్న రోగులకు సంబంధించిన రక్త పరీక్షలు ఉన్నాయని...? మీరు ఇక్కడి నుంచి వెళ్లిపోండి.... లేదంటే రక్త పరీక్షలకు సంబంధించిన శాంపుల్స్ ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ కాలేదు... అయిన తర్వాత టీ హబ్ కి వెళ్తాయి.... అక్కడ కూడా సమయం పడుతుంది.... నీకు అంత అవసరం ఉంటే రెండు మూడు గంటల తర్వాత ఒకసారి వచ్చి రిపోర్టులు వచ్చినాయో లేదో తెలుసుకొని పో అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్నారని పలువురు వాపోతున్నారు. రోగులు తీవ్రమైన విష జ్వరాలతో పాటు వాంతులు విరోచనాలతో బాధపడుతూ వివిధ విభాగాలలో బెడ్ పైనే సకాలంలో రక్త పరీక్షలకు సంబంధించిన రిపోర్టులు రాక వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగుల పరిస్థితిని చూసి ఆందోళన చెందుతూ సంబంధిత సిబ్బందిని ప్రశ్నిస్తే, పోలీసులకు సమాచారం అందించి అరెస్టు చేయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పలువురు పేర్కొంటు న్నారు. దీంతో రోగులతో పాటు రోగి బంధువులు వైద్య సిబ్బంది ఎంత నిర్లక్ష్యం చేసిన ఎలాగైనా మన రోగికి వైద్యం అందాలనే ఉద్దేశంతో బిక్కుబిక్కు మంటూ రక్త పరీక్షలకు సంబంధించిన రిపోర్టుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఏడవ అంతస్తు వరకు కిందికి, మీదికి పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడు తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, ప్రభుత్వాసుపత్రిలో రాజ్యమే లుతోన్న నిర్లక్ష్య వైఖరిపై కఠిన చర్యలు చేపడుతూ, రోగులకు సకాలం వైద్య సేవలందించేలా చర్యలు చేపట్టాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భూ వివాదంలో ఒకరి హత్య

**ఇద్దరిపై కేసు నమోదు**



ఆర్మూర్, సెప్టెంబర్ 21 (మనం న్యూస్)ః అన్నదమ్ముల మధ్య జరిగిన భూ వివాదం హత్యకు దారి తీసింది. నారాయణపేట్ రాజారెడ్డి అనే వ్యక్తిని అతని తమ్ముడు రాజ్ కుమార్, మరదలు స్వప్న కొట్టి చంపినట్లు సిఐ సురేష్ బాబు చెప్పారు. ఆయన కథనం ప్రకారం ఆర్మూర్ పట్టణంలోని హుస్నాబాద్ వీధిలో నారాయణపేట రాజారెడ్డి, రాజ్ కుమార్ అనే అన్నదమ్ములు నివసిస్తున్నారు. వీరిద్దరికీ వ్యవసాయ భూమి విషయంలో తగాదా ఉంది. బుధవారం పొలం వద్ద భూమి విషయంలో ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో తమ్ముడు రాజ్ కుమార్ ఆయన భార్య స్వప్న కలిసి రాజారెడ్డిని కర్రతో తలపై బలంగా కొట్టడంతో రక్తస్రావం అయింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా రాజారెడ్డి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతుడి తమ్ముడు రాజ్ కుమార్, మరదలు స్వప్న పై హత్య నేరం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణ అనంతరం ఇద్దరిని అదుపులో తీసుకుంటామన్నారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు. మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం చేయించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సిపి



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్): రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ గురువారం బాల్కొండ, ఆర్మూర్ శాసనసభ నియోజకవర్గ కేంద్రాలలో ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి భీంగల్ పట్టణంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, ఎన్నికల సామాగ్రిని భద్రపర్చే స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ తదితర వాటికి అనువైన కార్యాలయాలు, ప్రభుత్వ భవనాలను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. భీంగల్ లోని తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, దాని పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్, ఆర్డీఓ కార్యాలయాలను, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ, వాటి పంపిణీకి సరిపడా స్థలం అందుబాటులో ఉందా లేదా అని పరిశీలన చేశారు. రవాణా సౌకర్యం, టాయిలెట్స్ వంటి వసతులు ఉన్నాయా అని స్థానిక అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట మరమ్మతులు, పరిశుభ్రత పనులు చేపట్టి పచ్చదనం పెంపొందించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేపడతామని సీ.పీ సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఆర్డీఓ కార్యాలయంలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, అదనపు డీసీపీ జయరాం, ఆర్మూర్ ఏసీపీ జగదీష్, కలెక్టరేట్ సూపరింటెండెంట్